# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- నస్పూర్‌లో ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన



సీసీసీనస్పూర్ : ఓటు హక్కు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 17: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై కళాబృందాలతో నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పోలింగ్ శాతం తక్కువగా ఉన్న చోట కళాకారులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్హులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, అభివృద్ధిని కాంక్షిస్తూ మీరు కోరుకున్న నాయకుడిని ఎన్నుకోవాలంటే తప్పని సరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వీప్ ఆధ్వర్యంలో కళాజాత బృందంతో అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 30న జరిగే పోలింగ్ రోజు సెలవు ఉందని ఇతర పనుల్లో నిమగ్నమై ఓటు వేయడం మరిచిపోవద్దని, ఓటు వేసిన తర్వాత పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరు నమోదు కోసం ఈ నెల 31వ తేదీ వరకు సమయం ఉందని, అర్హత గల యువతీ యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కళాజాత బృందం సభ్యులు సీసీసీ కార్నర్, గోదావరికాలనీ షిర్కె, సీసీసీ, తదితర ప్రాంతాల్లో తమ ప్రదర్శనలతో ఓటరు నమోదు, ఓటు హక్కు సద్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, కళాకారులు మామిండ్ల లక్ష్మణ్, మురళీ, రమేశ్, రామటెంకి రాజతిరుపతి, సల్లూరి కృష్ణ, గర్జన, రాజేశ్, బీర్‌పూరి శ్రీనివాస్, సల్లూరి సత్యం, నాగలక్ష్మి, నిరోష, సంధ్య, కొప్పర్తి రవీందర్, గొడిసెల కృష్ణ, పడకపురం రవి, సమీర, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల నియమావళి పూర్తిగా తెలిసి ఉండాలి**

నస్పూర్, అక్టోబర్ 17 : శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అమలవుతున్న ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు ఎన్నికల అధికారులు పూర్తిగా తెలుసుకుని ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాములు, సిడాం దత్తుతో కలిసి మాస్టర్ల ట్రైనర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో నిర్వహించాల్సిన విధులపై సిబ్బందికి అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. నవంబర్ 3న నోటిఫికేషన్ విడుదల, 10న నామినేషన్లు సమర్పించేందుకు ఆఖరు తేదీ, 13న నామినేషన్ల పరిశీలన, 15న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5 వరకు అమలులో ఉంటాయన్నారు. జిల్లాలో మొత్తం 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖసహాయసంచాలకుడు రమేశ్, తహసీల్దార్, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## భారీగా నగదు సీజ్

- ఇప్పటివరకూ రూ.1,08,47,443 పట్టివేత

గర్మిళ్ల, అక్టోబర్ 17: తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం వరకు సరైన ఆధారాలు చూపని రూ.1,08,47,443ను సీజ్ చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## రూ.1.75 లక్షలు సీజ్

గర్మిళ్ల, అక్టోబర్ 17: జిల్లా కేంద్రంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.1.75 లక్షల నగదును సీజ్ చేసినట్లు పట్టణ ఎస్ఐ రాజేందర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం లక్ష్మి టాకీస్ వద్ద తనిఖీ చేస్తుండగా భగవంతంవాడకు చెందిన ఏ యుగేంధర్ రూ. 1.75 లక్షల నగదును బైక్‌పై తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీలో ఎన్నికల స్క్వాడ్ హెడ్ మధుకర్, పట్టణ సీఐ ముస్కె రాజు. ఎస్ఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో రూ 5.94 లక్షలు స్వాధీనం

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 17: బెల్లంపల్లివన్‌టౌన్ సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో పోలీసులు కన్నాల రాష్ట్రీయ రహదారి, కాంటా ప్రాంతాల్లో తనిఖీ చేశారు. మందమర్రికి చెందిన బొద్దున రమేశ్ వద్ద రూ .1.24లక్షలు, బెల్లంపల్లి పట్టణానికి చెందిన బండి మల్లేశ్ వద్ద రూ. 2.50 లక్షలు, టీ.సూర్యకుమార్ వద్ద రూ.1. 50 లక్షలు, తాండూర్ ఐబీ కి చెందిన షేక్ ఫయాజుద్దీన్ వద్ద రూ.70 వేల నగదు లభించింది. ఆధారాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని ఎఫ్ఎస్టీ టీం సభ్యులకు అప్పగించినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు.

## దుర్గాదేవికి పూజలు



యువ శక్తి దుర్గామాత మండపంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్

శ్రీరాంపూర్, అక్టోబర్ 17 : శ్రీరాంపూర్ ఆర్కే 8 భగత్ సింగ్‌నగర్‌లో కౌన్సిలర్ పూదరి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ శక్తి దుర్గాదేవి మండపంలో మంగళవారం నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు ఈ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని కోరారు. ప్రజలు దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్ పంబాల గంగాఎర్రయ్య, మహేశ్, యువ శక్తి దుర్గాదేవి వేడుకల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీరాములు, బౌతు వెంకటేశ్, కాదాసి హరీశ్, తిప్పని రాయలింగు, తిరుపతి, రాజేశ్, మాజీ సర్పంచ్ కమలాకర్‌రావు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని యువతిని తల్లిదండ్రులకు అప్పగింత



పోలీసుల సమక్షంలో యువతిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న కుమార్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 17 : మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న యువతికి ఆశ్రయం ఇచ్చి పోలీసుల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన మంగళవారం మంచిర్యాలలో జరిగింది. ఈ నెల 15న పట్టణంలోని కాలేజ్‌రోడ్‌లో మతిస్థిమితం లేకుండా యువతి తిరుగుతున్నదని స్థానికులు కల్వరీ యువశక్తి అనాథాశ్రమ నిర్వాహకులు డాక్టర్ ములకాల కుమార్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కుమార్ 100కు సమాచారం అందించగా అక్కడికి బ్లూ కోల్ట్స్ పోలీసులు తిరుపతి, రవి చేరుకొని యువతి వివరాలు తెలుసుకొని ఎస్ఐ రాజేందర్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ ఆదేశాల మేరకు యువతిని ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి వివరాలు సేకరించారు. సోషల్ మీడియాలో పోలీసుల సహకారంతో వైరల్ చేశారు. మంగళవారం యువతికి సంబంధించిన వివరాలతో ఆమె తండ్రి సర్వర్ అనాథాశ్రమానికి చేరుకోగా సీఐ ముష్కె రాజు సమక్షంలో మతిస్థిమితం లేని యువతిని తండ్రికి అప్పగించారు. ఈ సందర్భంగా కుమార్‌ను సీఐ రాజు, ఎస్ఐ రాజేందర్‌తో పాటు యువతి కుటుంబ సభ్యులు అభినందించారు. అనాథలు, మతిస్థిమితం లేని వారు కనిపిస్తే సెల్ నంబర్ 97019 73636కు సమాచారం ఇవ్వాలని కుమార్ కోరారు. .

## ప్రశాంతంగా కొనసాగిన ఓపెన్ పరీక్షలు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 17 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. పదవ తరగతిలో 48 మందికి గాను 35 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్‌లో 125 మంది విద్యార్థులకు గాను 88 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను మంచిర్యాల డీఈవో యాదయ్య తిరిగి పరిశీలించారు.

## కేంద్ర బృందం పర్యటన



వివరాలు సేకరిస్తున్న కేంద్ర బృందం అధికారులు

తాండూర్, అక్టోబర్ 17 : మండలంలోని మాదారం, మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం కేంద్ర సచివాలయ అధికారుల బృందం (కేంద్ర బృందం) కాత్రి అభిషేక్, సంగ్వాన్ అమన్ దీప్, కౌశిక్ హిమాన్షు, అమిత్ కుమార్, అక్షత్ గౌతం పర్యటించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడారు. తీసుకున్న రుణాలు, ఉపాధి, నెలసరి ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఐసీడీఎస్ ద్వారా అమలవుతున్న పథకాలు, ఆశ కార్యకర్తల పని తీరు గురించి ఆరా తీశారు. బృందం సభ్యులు మాట్లాడుతూ మండలంలో నాలుగు రోజులు పర్యటించి ప్రభుత్వ పథకాలు అమలు, పనితీరుపై ప్రజలు, లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరిస్తామని వెల్లడించారు. బృందం వెంట ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐకేపీ ఏపీవో పోమానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, గ్రామ కార్యదర్శి సౌందర్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

यूनियन बैंक ऑफ़ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

**మంచిర్యాల శాఖ**
చిరునామా: వెంకటేశ్వరా థియేటర్ ఎదురుగా, మార్కెట్ రోడ్, మంచిర్యాల-504208
ఇ-మెయిల్: ubin0803634@unionbankofindia.bank

Ref: UBI/SARFAESI/2023-24/3, తేది: 19.09.2023

**ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ కొరకు SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**దిగువ వారికి:**
మరణించిన శ్రీ పల్లికొండ లింగయ్య న్యాయవారసులు: 1) **శ్రీమతి పల్లికొండ లావణ్య,** భర్త. లేట్ పల్లికొండ లింగయ్య, H.No. 19-415, కాలేజ్ రోడ్, మంచిర్యాల జిల్లా–504208, 2) **శ్రీ P. సాయి కృష్ణ (కుమారుడు),** తండ్రి లేట్ పల్లికొండ లింగయ్య, H.No. 19-415, కాలేజ్ రోడ్, మంచిర్యాల జిల్లా–504208, 3) **శ్రీ P. సాయి కిరణ్ (కుమారుడు),** తండ్రి లేట్ పల్లికొండ లింగయ్య, H.No. 19-415, కాలేజ్ రోడ్, మంచిర్యాల జిల్లా–504208, **కో–అప్లికెంట్: శ్రీమతి పల్లికొండ లావణ్య,** భర్త లేట్ పల్లికొండ లింగయ్య, H.No. 19-415, కాలేజ్ రోడ్, మంచిర్యాల జిల్లా–504208, **కో–ఆబ్లిగెంట్:** శ్రీ ఆదండ్ల శంకర్, తండ్రి శ్రీ చంద్రయ్య, H.No.12-869/3, రెడ్డి కాలనీ, మంచిర్యాల–504208.

**సర్/ మేడమ్**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు**

ఇందులో చిరునామాదారు నం.1 అయిన మీరు మా **మంచిర్యాల శాఖ** నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయి/ వాయిదా/ వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కం రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా **14.09.2023** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి తదనంతర వడ్డీతో 14.09.2023 నాటికి **రూ.8,78,580/– (ఎనిమిది లక్షల డబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఎనబై రూపాయలు మాత్రమే)** పైన తెలిపిన ఖాతాలో నెం.1 అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాల దిగువ ఇవ్వబడినవి.

| వసతి స్వభావం | NPA తేదీ నాటికి అనగా 14.09.2023 నాటికి బకాయి మొత్తం | వర్తించని వడ్డీ నుండి... వరకు | అపరాధ వడ్డీ (సింపుల్) | బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ఛార్జీలు | మొత్తం బకాయి |
|---|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్ 036330100024593 | 8,78,580.00 | 0 | 0 | 0 | రూ. 8,78,580.00 |

అప్లికెంట్ – **శ్రీ పల్లికొండ లింగయ్య** (న్యాయవారసులు శ్రీ P. సాయి కృష్ణ మరియు శ్రీ P. సాయి కిరణ్) మరియు **శ్రీమతి పల్లికొండ లావణ్య** మరియు **కో–ఆబ్లిగెంట్ శ్రీ ఆదండ్ల శంకర్** నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు **12.04.2012**న డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేసారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

**స్థిరాస్తి వివరణ**

**శ్రీ పల్లికొండ లింగయ్య** (న్యాయవారసులు శ్రీ P. సాయి కృష్ణ మరియు శ్రీ P. సాయి కిరణ్ మరియు శ్రీమతి పల్లికొండ లావణ్య)కు చెందిన 150 చ.గజాల విస్తీర్ణం, మంచిర్యాల, జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ దగ్గర, గర్మిళ్ళ గ్రామం, NTR నగర్ దగ్గర, H.No. 19-400 (పాత), 19-407/7 (కొత్త), సర్వే నం. 70/3, గర్మిళ్ళ శివారు వద్దగల నివాస భూమి మరియు భవనం యావత్తూ మరియు **సరిహద్దులు:** తూర్పు: నామాల రాజయ్య ఇల్లు, పడమర: 30’–00’’ వెడల్పు మున్సిపల్ ప్రతిపాదిత రోడ్, ఉత్తరం: రమణ ప్లాట్, దక్షిణం: వేముల రమేష్ ఇల్లు. **యజమాని పేరు:** శ్రీ పల్లికొండ లింగయ్య, డాక్యుమెంట్ నం. 4742/2012, తేది: 17.04.2012.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటుగా **రూ. 8,78,580/- (ఎనిమిది లక్షల డబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఎనబై రూపాయలు మాత్రమే)**ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
మంచిర్యాల**